### విదేశీ కరెన్సీ మార్పు పేరుతో..

# దృష్టి మళ్లించి మోసాలు

**అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు**



సిటీబ్యూరో: దుబాయ్ ధీరమ్స్ తక్కువ ధరకు ఇస్తామంటూ నమ్మిస్తూ.. అమాయకులను మోసం చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ శ్రీబాల కథనం ప్రకారం.. ఢిల్లీకి చెందిన మహ్మద్ ఇమ్రాన్ షేక్, వాహిద్‌షేక్, నిషా, బీహార్‌కు చెందిన హాసీమ్ ఆలం, మహ్మద్ అలీ షేక్, యూపీకి చెందిన షేక్ నిసార్ అహ్మద్ ఒక ముఠాగా ఏర్పడ్డారు. చిన్న చిన్న వ్యాపారుల వద్దకు వెళ్లి దుబాయ్ కరెన్సీ ధీరమ్ తమ వద్ద ఉన్నదని, ఇండియన్ రూపాయలు ఇస్తే తక్కువ ధరకు వాటిని ఇస్తామంటూ నమ్మిస్తారు. రద్దీ ప్రాంతాలలో ఉండేవారిని ఎంచుకుంటారు. ఈ ముఠా మాటలు నమ్మి.. విదేశీ కరెన్సీని మార్చుకోవాలనుకునే వారి దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తారు. బండిల్స్‌లో పైనా, కింద ధీరమ్స్ పెట్టి.. బాధితుల దృష్టి మళ్లించి నోట్ల కట్టలు వారి చేతిలో పెడతారు. వారిచ్చే రూపాయలు తీసుకొని.. అక్కడి నుంచి పరారవుతారు. బాధితుల ఫిర్యాదు మేరకు బోయిన్‌పల్లి, తిరుమలగిరిలో కేసులు నమోదయ్యాయి. దీంతో నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి బృందం రంగంలోకి దిగి.. ఈ ముఠాను అరెస్ట్ చేసింది. ఈ ముఠా నుంచి రూ. 7.47 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. విదేశీ కరెన్సీని మార్చుకోవడానికి వచ్చే ముఠాలపై జాగ్రత్తగా ఉండాలని, స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలని డీసీపీ సూచించారు.

## రూ. రెండు లక్షలకు.. 4 లక్షల డాలర్లు



నిందితుడు నదీం

ఖైరతాబాద్, డిసెంబర్ 20 : రూ. రెండు లక్షల భారత కరెన్సీ ఇస్తే.. రూ.4 లక్షల విలువైన డాలర్లు ఇస్తామని ఓ వ్యక్తిని బురిడీ కొట్టించారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని నిమ్స్ దవాఖానలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. జియాగూడకు చెందిన జయప్రకాశ్ సీబీఎస్ వద్ద చెప్పుల షాపు నిర్వహిస్తుంటాడు. అతడికి పాతబస్తీకి చెందిన నదీమ్ అలియాస్ ఉమర్, రాంలాల్ పరిచయమయ్యారు. తమ వద్ద రూ.4లక్షల విలువైన అమెరికన్ డాలర్లు ఉన్నాయని, భారత కరెన్సీకి రెట్టింపు ఇస్తామని నమ్మబలికారు. అనుకున్నట్లుగానే రూ.2 లక్షలకు 4 లక్షల విలువైన డాలర్లు ఇస్తామని ఒప్పందం చేసుకున్నారు. తాను నిమ్స్‌లో ఉద్యోగినని, అక్కడి పార్కింగ్ స్థలంలో నగదును మార్చుకుందామని నదీం చెప్పాడు. అక్కడికి వెళ్లి తన వద్ద ఉన్న రూ.1.88 లక్షలు ఇవ్వగానే.. డాలర్ల సంచిని చేతిలో పెట్టి రాంలాల్ పరారయ్యాడు. అనుమానం వచ్చి వాటిని పరిశీలించగా, పైన కొన్ని డాలర్ నోట్లు పెట్టి.. కింద న్యూస్ పేపరు ముక్కలు ఉంచారు. మోసాన్ని గుర్తించి.. నదీంతో గొడవకు దిగాడు. తీవ్రంగా వాగ్వాదం జరుగుతుండగా, గుర్తించిన నిమ్స్ సెక్యూరిటీ సిబ్బంది వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రౌడీషీటర్లూ.. ప్రవర్తన మార్చుకోండి

- నగర పోలీసు కమిషనరేట్‌లో కోర్టు నిర్వహించిన సీపీ
- ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ పవర్స్‌తో రెండు గ్యాంగ్‌ల కేసుల విచారణ
- భవిష్యత్‌లోనూ ఈ అధికారాలను వినియోగిస్తాం..
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి




కేసులను విచారిస్తున్న సీపీ శ్రీనివాస్‌రెడ్డి

సిటీబ్యూరో, డిసెంబర్ 20 (నమస్తే తెలంగాణ): ప్రజా జీవితానికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేసే రౌడీలు, గుండాల కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. క్రిమినల్ ప్రొసిజర్ కోడ్‌లోని సెక్షన్ 107 మేరకు బుధవారం బంజారాహిల్స్ ఐసీసీసీలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం కోర్టును నిర్వహించారు. ఈ కోర్టులో ఆయన అదనపు జిల్లా మేజిస్ట్రేట్ (ఎగ్జిక్యూటివ్)గా మారి, రెండు వేర్వేరు ఘటనలకు సంబంధించిన ముఠాల మధ్య ఆదిపత్య పోరులో దాడులు, ప్రతి దాడులతో గ్యాంగ్‌వార్‌కు పాల్పడుతున్న అంశాలను ప్రస్తావిస్తూ.. ఆయా కేసులను విచారించారు. ఇందులో భాగంగా కాలాపత్థర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసించే రౌడీషీటర్లు మహ్మద్ షాన్‌వాజీ ఘూజీ, మైలార్‌దేవ్‌పల్లికి చెందిన మహ్మద్ ఆర్ఫాజ్ ముఠాల మధ్య గ్యాంగ్ వార్ నడుస్తున్నది. ఈ ఆదిపత్య పోరులో ఒక ముఠాపై మరో ముఠా దాడులు చేయడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ రెండు గ్యాంగ్‌లను పోలీస్ కమిషనర్ కోర్టుకు పిలిపించారు. రౌడీయిజం, గ్యాంగ్‌వార్‌తో జరిగే అనర్థాలను వివరిస్తూ.. రెండు ముఠాల మైండ్ సెట్ మార్చుకోవాలని మందలించారు. భవిష్యత్‌లో ఇలాంటి వ్యవహారాలను ఉపేక్షించమని హెచ్చరిస్తూ.. విచారణ వాయిదా వేశారు. అలాగే, బంజారాహిల్స్ ఠాణా పరిధికి చెందిన రౌడీషీటర్ సయ్యద్ మాజీద్, ఆసీఫ్‌నగర్ ఠాణా పరిధికి చెందిన రౌడీషీటర్ సయ్యద్ ఎజాజ్ ముఠాల మధ్య పోరు కొనసాగుతున్నది. ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో ఆయా ఠాణాలలో కేసులు నమోదయ్యాయి. ఈ ముఠాను కూడా సీపీ మందలించి, ప్రవర్తన మార్చుకోవాలని సూచిస్తూ విచారణ వాయిదా వేశారు. నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే ఉపేక్షించమని హెచ్చరించారు. భవిష్యత్‌లో ఈ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అధికారాలను వినియోగిస్తామని సీపీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## హాస్టల్ లో సమస్యలను పరిష్కరించాలంటూ..

**తరగతులు బహిష్కరించిన విద్యార్థులు**

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 20: నిజాం కళాశాల లేడీస్ హాస్టల్‌లో సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కళాశాల లేడీస్ హాస్టల్‌లో వసతులను తక్షణమే కల్పించాలంటూ బుధవారం విద్యార్థులు ఆందోళన బాటపట్టి బషీర్‌బాగ్ చౌరస్తాలోని బాబూజగ్జీవన్‌రాం విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. హాస్టల్‌లోని సమస్యలను పరిష్కరించాలని ప్రిన్సిపాల్ భీమాను ఎన్ని మార్లు వేడుకున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క బెడ్‌పై ముగ్గురు విద్యార్థులు ఎలా ఉంటారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రిన్సిపాల్ స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.



బషీర్‌బాగ్ చౌరస్తాలోని బాబూజగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న నిజాం కళాశాల హాస్టల్ విద్యార్థులు

## కేంద్రసాయుధ బలగాల్లో.. ఉచిత శిక్షణ

కాచిగూడ, డిసెంబర్ 20: కేంద్ర సాయుధ బలగాల్లో ఉద్యోగాల భర్తీకి పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణను ఇవ్వనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు ముప్వ రాంరెడ్డి, గద్దె భాస్కర్, సందీప్ తెలిపారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర సాయుధ బలగాలు బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఐటీబీటీ, ఆర్‌పీఎఫ్ ఉద్యోగాలకు ఉచితంగా శిక్షణను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న నిరుద్యోగ యువకులు ఈ నెల 21వ తేదీలోగా వివరాలు నమోదు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 23న హైదరాబాద్, గుంటూరులో అర్హత పరీక్షను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు 3 నుంచి 4 నెలల పాటు ఉచిత శిక్షణ ఉంటుందన్నారు. ఇతర వివరాల కోసం 97036 51233, 73375 85959, 90007 97789లో సంప్రదించాలని కోరారు.

## హెచ్‌సీయూ.. వారంలో ఇద్దరు సిబ్బంది మృతి

- యాజమాన్యం వేధింపులే కారణమంటూ..
  ఆందోళనకు దిగిన సిబ్బంది, విద్యార్థులు

కొండాపూర్, డిసెంబర్ 20 : గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వారం రోజుల్లో యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల ఇద్దరు సిబ్బంది చనిపోయారంటూ వర్సిటీ సిబ్బంది, విద్యార్థులు బుధవారం క్యాంపస్ ప్రధాన ద్వారం వద్ద ఆందోళనకు దిగారు. హిందీ విభాగంలో పని చేస్తున్న వినోద్, పారిశుధ్య విభాగంలో పని చేసే ప్రవీణ్ మృత్యువాత పడ్డారు. హిందీ విభాగాధిపతి వేధింపులు తాళలేక వినోద్ గుండె పోటుతో మరణించగా, పై అధికారుల వేధింపులతో ప్రవీణ్ పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆందోళనకారులు తెలిపారు. పనిచేస్తున్న సమయంలో ఛాతిలో నొప్పి వస్తున్నదని వినోద్ చెబుతున్నా.. సదరు విభాగాధిపతి అలోక్ పాండే పట్టించుకోకుండా, డాక్టర్ సలహా తీసుకోకుండానే తనకు తానే ఏదో ఒక మందునిచ్చి, దవాఖానకు తరలించకుండా నిర్లక్ష్యం వహించడంతో వినోద్ మృతి చెందినట్లు తెలిపారు. పారిశుధ్య విభాగంలో ఉన్నతాధికారుల వేధింపులు తట్టుకోలేక ప్రవీణ్ పని చేస్తున్న చోటునే పురుగుల మందు తాగాడని, తోటి సిబ్బంది దవాఖానకు తరలించారని తెలిపారు. చికిత్స పొందుతూ గత వారం మృతి చెందాడని పేర్కొన్నారు. రోజులు గడుస్తున్నా.. యాజమాన్యం పట్టించుకోవడంలేదని, మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని వర్సిటీ సిబ్బంది, విద్యార్థులు ఆందోళనకు దిగారు.

### తరచూ అనుమానిస్తున్నదని..

## భార్యను హత్య చేసిన భర్త

మియాపూర్ , డిసెంబరు 20 : తరచూ గొడవ పడుతూ.. అనుమానిస్తున్నదన్న కోపంతో ఓ భర్త కట్టుకున్న భార్యను అంతమొందించాడు. ఈ ఘటన మియాపూర్ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎంఏనగర్‌లో కుమ్మరి రాజేశ్, రాజేశ్వరి దంపతులు. వీరికి ఇద్దరు సంతానం. గత నెల 30న రాజేశ్ ఓటు వేసేందుకు సొంతూరు వెళ్లి.. తిరిగి ఈ నెల 2న వచ్చాడు. దీంతో భర్తతో రాజేశ్వరి గొడవ పడింది. తరచూ భార్య వేధింపులు, అనుమానాలపై ఆగ్రహం పెంచుకున్న రాజేశ్ భార్యను అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు. ఈ నెల 10న గండిమైసమ్మ వద్ద ఫంక్షన్ ఉన్నదని చెప్పి భార్య రాజేశ్వరిని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లిన రాజేశ్.. మార్గమధ్యలో పొదల్లోకి తీసుకెళ్లి బండరాయితో మోది హత్య చేశాడు. ఆ తర్వాత ఇంటికి చేరుకున్నాడు. ఈ నెల 12న రాజేశ్వరి కనపడకుండా పోయిందని పేర్కొంటూ ఆమె తల్లి విశ్వనాథుల స్వరూప మియాపూర్ ఠాణాలో ఫిర్యాదు చేసింది. అల్లుడు రాజేశ్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ ఆ ఫిర్యాదులో పేర్కొంది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు రాజేశ్‌ను విచారించగా.. భార్యను హత్య చేసినట్లు అంగీకరించాడు. ఈ మేరకు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో..

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 20: ఘట్‌కేసర్‌లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు. ఘట్‌కేసర్ పోలీసుల కథనం ప్రకారం.. మేడిపల్లికి చెందిన హనోక్‌కుమార్ (52) బుధవారం తన వాహనంపై కూతురు స్వాతిని తీసుకొని కొండాపూర్‌లోని సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలకు బయలుదేరాడు. ఘట్‌కేసర్‌లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వాహనం అదుపుతప్పి హనోక్‌కుమార్ రోడ్డుపై కుడివైపు పడిపోగా.. స్వాతి ఎడమ వైపు పడిపోయింది. అదే సమయంలో వచ్చిన ఆర్టీసీ బస్సు రోడ్డుపై పడిపోయిన హనోక్‌మార్ పైనుంచి వెళ్లడంతో తీవ్రగాయాలతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


**కెనరా బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
Syndicate

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సెంట్రమ్ బిల్డింగ్, 2వ అంతస్తు, గోకుల్ రోడ్ హుబ్బళ్లి-580030. టెలిఫోన్: 0836-2239410, ఇ-మెయిల్ :cb7261@canarabank.com

**చర & స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9 కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద చర/ స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

**ఇ-వేలం తేది & సమయం: 09-01-2024న ఉ. 11.30గం. నుండి మ.12.30గం.వరకు (అమ్మకం పూర్తయ్యేంత వరకు ప్రతీది 10 నిమిషాల కాలవ్యవధిగల అపరిమిత పొడిగింపుతో), బయానా డిపాజిట్‌కు చివరి తేది: 08-01-2024న సా. 4.00 గం.**

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన కెనరా బ్యాంక్, కలబురగి మెయిన్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు **రుణగ్రహీత/హామీదారు (1) M/s మానసాదేవి బేకర్స్ ప్రైవేట్ లిమిటెడ్,** 6-3-855/10/A, 4A, సమాజ్ పతిజీ అపార్ట్‌మెంట్స్, నీరజ్ పబ్లిక్ స్కూల్ లేన్ దగ్గర, గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా, అమీర్‌పేట్, హైదరాబాద్-500016, తెలంగాణ **మరియు హామీదారులు:** 1) **శ్రీ విష్ణు దత్త్‌గుప్తా, డైరెక్టర్,** 2) **శ్రీ అజయ్ కుమార్ అగర్వాల్, డైరెక్టర్,** 3) **శ్రీ విశేష్ గుప్తా, డైరెక్టర్,** 4) **శ్రీమతి కరుణ అగర్వాల్, డైరెక్టర్,** 5) **శ్రీమతి ఆషా గుప్తా నుండి కెనరాబ్యాంక్, స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బళ్లికు ఉన్నబకాయి రూ. 6,45,74,142/- (ఆరు కోట్ల నలభై ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల నూట నలభై రెండు రూపాయలు మాత్రమే) ప్లస్ 01-12-2023 నుండి తదుపరి వడ్డీ మరియు వ్యయాలు/చార్జీలు రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన" 09-01-2024**న విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**చర మరియు స్థిర ఆస్తుల వివరాలు మరియు పూర్తి వివరణ**

16188.00 చ.మీటర్ల విస్తీర్ణం కలిగి, గ్రామం కేసరటగి హోబ్లి కసబ తాలుకా గుల్బర్గా జిల్లా గుల్బర్గా పరిధిలో నందూర్ కేసరటగి ఇండస్ట్రియల్ ఏరియాలో సర్వే నం. 61లో ప్లాట్ నం. 198Aలో భూమి మరియు భవనం మొత్తం. **సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం. 198/B, పడమర: 18.00m వెడల్పు, KIADB ప్రతిపాదిత రోడ్ నం. 16, ఉత్తరం: ప్లాట్ నం. 211, దక్షిణం: 30 మీటర్ల వెడల్పు PWD రోడ్.**

**రిజర్వు ధర: రూ. 404.00 లక్షలు బయానా (EMD) : రూ. 41.00 లక్షలు**

ఆస్తిపై బ్యాంకుకు తెలిసినంత వరకు ఎలాంటి తాకట్టు రుణభారాలు లేవు. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన **'ఇ-వేలం'** లింక్‌ను రిఫర్ చేయండి లేదా ఏదేని పనిరోజున కార్యాలయ వేళల్లో సంప్రదించండి: **చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బళ్లి, ఫోన్ నం.** (9480696809, 9008223722, 9874084535 & 7903600526)

**గమనిక:** A) రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని ఆథరైజ్డ్ ఆఫీసర్, కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బళ్లి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా డిపాజిట్ చేయాలి లేదా కెనరా బ్యాంక్, **స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బళ్లి, A/c No. 209272434, IFSC కోడ్: CNRB0007261** ఖాతా జమకు RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా 08-01-2024న సా. 4.00గం.లోగా డిపాజిట్ చేయాలి **(ఇంటర్ బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ఆప్షన్ సెలెక్ట్ చేయండి)** B) **ఆస్తిని 21-12-2023 నుండి 05-01-2024 వరకు బ్యాంక్ పని రోజులలో పని వేళలలో అధీకృత అధికారి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో తనిఖీ చేసుకోవచ్చును.** C) వేలం పైన తెలిపిన విధంగా రిజర్వు ధర వద్ద ప్రారంభమవుతుంది. **బిడ్డర్లు ఆస్తి కొరకు రూ. 10000/- గుణకాలలో తమ ఆఫర్లు పెంచుకోవచ్చును.** ఆన్‌లైన్ వేలం ముగింపు సమయానికి అత్యధిక బిడ్ (రిజర్వు ధరకు పైన) దాఖలు చేసిన బిడ్డరు గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడతాడు. అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి గెలుపొందిన బిడ్డరు పేరున నిర్ధారించబడుతుంది. D) **వేలం ప్రదేశం: కెనరా బ్యాంక్, అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బళ్లి**

**ప్రదేశం: హైదరాబాద్, తేది: 20-12-2023** **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.**